

మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి...

తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 5 | సంచిక : 366 | పేజీలు :8 | వెల : రూ.2/- | 29-01-2026 | వైఎస్సార్ కడప

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

టెక్నాలజీతో టెన్షన్

- టెక్నాలజీ ఒత్తిడికి ఆధ్యాత్మికతే మందు
- విజయవాడ ఉత్సవ్ 2.0 ఘనంగా ముగింపు
- ఉత్సవాల నిర్వాహకులకు చంద్రబాబు అభినందనలు
- విజయవాడ ఉత్సవ్ 3.0 ప్రపంచస్థాయిలో జరగాలి
- సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కీలకం
- కళలు, జానపద ప్రదర్శనలకు ప్రశంసలు
- ఆధ్యాత్మికతతో మనసును జయించవచ్చు
- మానసిక ఒత్తిడికి సాంస్కృతిక ఉత్సవాలే ఉపశమనం
- సోషల్ మీడియా రీల్స్‌కు దూరంగా ఉండాలి
- ఉచిత బస్సుతో మహిళలకు దేవాలయ దర్శనం
- పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వర్మలు
- పుణ్యక్షేత్రాల్లో ఉత్సవాలతో పర్యాటక అభివృద్ధి
- శభాష్ విజయవాడ అంటూ చంద్రబాబు ప్రశంసలు



అమరావతి మన జనప్రగతి -- సాంకేతికత (టెక్నాలజీ) మనకు పురోగతిని అందిస్తుందవచ్చు కానీ, దాంతో పాటు తీవ్రమైన ఒత్తిడిని కూడా మోసుకొస్తోందని, ఆ టెన్షన్‌ను జయించడానికి ఏకైక మార్గం ఆధ్యాత్మికతేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం ఎంత ముఖ్యమో, మన సంస్కృతీ సంప్రదాయాలను, వేల ఏళ్ల వారసత్వాన్ని కాపాడుకోవడం కూడా అంతే కీలకమని ఆయన ఉద్ఘాటించారు. విజయవాడలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించిన "విజయవాడ ఉత్సవ్ 2.0" ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "విజయవాడ ఉత్సవాన్ని రెండోసారి దేశం, ప్రపంచం గుర్తుంచుకునేలా నిర్వహించారు. ఇందుకు కారణమైన నిర్వాహకులను, విజయవాడ ప్రజలను పేరుపేరునా అభినందిస్తున్నాను. మీ అందరినీ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. విజయవాడ ఉత్సవం 3.0 ప్రపంచమే మనవైపు తిరిగి చూసేలా నిర్వహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. ఈ విజయానికి దుర్గమ్మ తల్లి ఆశీస్సులే కారణం" అని అన్నారు. మన కళలు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను చాటిచెప్పేలా ఈ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. సంగీతం, నృత్యం, జానపద కళలు, సాంస్కృతిక ప్రదర్శనలతో దసరా ఉత్సవాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారని కొనియాడారు. ఈ ఉత్సవాలతో పాటు 'సరస్ సదస్సు'ను కూడా ఇక్కడే నిర్వహించడం విజయవాడకు ఒక ప్రత్యేకమైన శోభను తెచ్చిపెట్టిందని ఆయన పేర్కొన్నారు.

రాముడి ఆదర్శాలే మనకు స్ఫూర్తి

విజయదశమి వేడుకల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ

శ్రీరాముడి ఆదర్శాలతోనే వికసిత భారత్ సాధ్యమన్న ప్రధాని

సమాజాన్ని విభజించి, సంస్కృతిని ద్వేషించేవారే దేశ శత్రువులని వ్యాఖ్య

ప్రతి ఒక్కరూ 'రాష్ట్ర ప్రథమ్' సంకల్పంతో ముందుకెళ్లాలని పిలుపు

ఢిల్లీలోని ఇంద్రప్రస్థ మైదానంలో రావణ దహనాన్ని ప్రారంభించిన మోదీ

జాతీయం, అమరావతి మన జనప్రగతి

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన విజయదశమి పర్వదినం సందర్భంగా దేశ ప్రజలందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్రమైన రోజున శ్రీరాముడి ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలని



నవంబరు 11

- కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుపై విజయసాయి రెడ్డి పోస్ట్
- నవంబర్ 11న ఉదయం 11 గంటల 11 నిమిషాలకు విజయవాడలో పార్టీ ఆవిర్భావ సభ
- రెండు పార్టీలు, రెండు కుటుంబాల దోపిడీకి ముగింపు పలకడమే లక్ష్యమని వెల్లడి
- ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్, యువతకు 100% ఉపాధి వంటి హామీలు

అమరావతి మన జనప్రగతి

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తుండడం తెలిసిందే. ఇవాళ విజయదశమి సందర్భంగా ఆయన తన పార్టీ ఎప్పుడు ప్రకటించేది వెల్లడించారు. నవంబర్ 11వ తేదీన, ఉదయం 11 గంటల 11 నిమిషాలకు విజయవాడలోని ఎ-కన్వెన్షన్ సెంటర్‌లో పార్టీ ఆవిర్భావ కార్యక్రమం ఉంటుందని సోషల్ మీడియాలో ఓ



ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు పార్టీలు, రెండు కుటుంబాల దోపిడీకి ముగింపు పలకడమే తమ ప్రధాన ఎజెండా అని ఈ ప్రకటనలో విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. కుల, మత రాజకీయాలను తిరస్కరించి, 'రెడ్ బుక్-రప్పా రప్పా ఫ్యాక్షన్ల' నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. అమ్మవారి దీవెనలతో, ప్రజల ఆకాంక్షలే ఎజెండాగా పార్టీని స్థాపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా తమ పార్టీ



స్థానిక ఎన్నికల్లో పోటీ చేయలేకే జగన్ నాటకాలు

ఓటమి భయంతోనే జగన్ నాటకాలాడుతున్నారు: భూమిరెడ్డి

పులివెందుల ప్రజలకు ఇప్పుడే నిజమైన స్వాతంత్ర్యం

వైసీపీ పాలనలో దాడులు, బలవంతపు ఏకగ్రీవాలు

మేయర్, చైర్మన్ పదవులకు కోట్ల వసూళ్లు: ఆరోపణ

జగన్ వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి

అమరావతి మన జనప్రగతి

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయలేక, ఓటమి భయంతోనే వైసీపీ అధినేత జగన్ నాటకాలాడుతున్నారని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కూటమి ప్రభుత్వం పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తుంటే, దానిని జీర్ణించుకోలేక జగన్ రోజుకో నాటకానికి తెరతీస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల్లో అడ్డదారులు తొక్కేందుకు చట్టం అంగీకరించకపోవడంతో జగన్ తట్టుకోలేక 'ప్రజాస్వామ్యం ఖూనీ' అయిందంటూ గగ్గోలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. అసలు "ఖూనీ" అనే పదానికి పేటెంట్ వైఎస్ కుటుంబానిదేనని, ఇప్పుడు ఆ పదాన్ని ఇతరులకు ఆపాదించడం మానుకోవాలని హితవు పలికారు. గతంలో వారి పాలనలో వ్యవస్థలను నాశనం చేసి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తుంటే ఓటమి భయంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని భూమిరెడ్డి ఆరోపించారు. "ప్రపంచంలో తనకంటే పెద్ద శాంతిదూత లేరన్నట్లు జగన్ ప్రవర్తిస్తుంటే నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న సామెత గుర్తొస్తోంది. ఆయన రాజకీయ ప్రస్థానమంతా హింస, దౌర్జన్యాలు, హత్యల పునాదులపైనే మొదలైంది. రక్తపు కూడు తింటూ సామ్రాజ్యాన్ని విస్తరించుకున్న వైఎస్ కుటుంబానికి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే

ఏపీ మున్సిపల్ ఎన్నికలు

- ఏపీలో 22,806 నామినేషన్లు ఆమోదం
- వివిధ కారణాలతో 1,531 నామినేషన్లు తిరస్కరణ
- మేయర్ పదవులకు వైసీపీ నుంచి 47 మంది పోటీ
- వార్డు సభ్యుల బరిలో టీడీపీ, వైసీపీ అభ్యర్థుల హోరు



అమరావతి మన జనప్రగతి

ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 28న జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సోమవారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 22,806 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజు) అధికారికంగా ప్రకటించింది. వివిధ కారణాలతో 1,531 నామినేషన్లను తిరస్కరించినట్లు అధికారులు వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలోని మేయర్లు/ఛైర్‌పర్సన్లు, వార్డు

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
22 -10-2026

స్థానిక ఎన్నికల్లో పోటీ చేయలేకే జగన్ నాటకాలు



మొదలైంది. రక్తపు కూడు తింటూ సామ్రాజ్యాన్ని విస్తరించుకున్న వైఎస్ కుటుంబానికి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు" అని ధ్వజమెత్తారు.

పులివెందులకు ఇప్పుడే నిజమైన స్వాతంత్ర్యం : దేశానికి 1947లో స్వాతంత్ర్యం వస్తే, వైఎస్ కుటుంబం చేతిలో బందీగా ఉన్న పులివెందుల ప్రజలకు 2026 అక్టోబర్‌లో అసలైన స్వాతంత్ర్యం వచ్చిందని భూమిరెడ్డి వ్యాఖ్యానించారు. దశాబ్దాలుగా ప్రజల ఓట్లను తామే వేసుకుంటూ లక్షల మెజారిటీలతో విర్రవీగిన వారికి, ఇప్పుడు ప్రజలు తిరుగుబాటు చేసి పోటీకి వస్తుంటే ఓర్వలేకపోతున్నారని అన్నారు. "పులివెందులలో వైసీపీ అభ్యర్థుల నామినేషన్లు వేస్తుంటే కూటమి కార్యకర్తలు కనీసం గిచ్చారా? కానీ మా అభ్యర్థులు నామినేషన్లు వేసే సమయానికి మారణాయుధాలతో వేలాది మంది వచ్చి పోలీసులపైనే హత్యాయత్నాలకు పాల్పడ్డారు" అని ఆరోపించారు. పోటీకి అభ్యర్థులే దొరకక, ఆ అసహనంతోనే వైసీపీ గొడవలకు దిగుతోందని ఆయన అన్నారు. గతంలో వందల కోట్ల పనులు చేయించుకుని కార్యకర్తలకు బిల్లులు చెల్లించకపోవడంతో వారే ఇప్పుడు పోటీకి దూరంగా ఉంటున్నారని తెలిపారు. పుంగనూరులో మిథున్ రెడ్డి తన కాన్వాయ్‌తో టీడీపీ కార్యకర్తలపైకి వాహనాలను ఎక్కించి గాయపరిచారని, దర్శిలో పోలీసుల విజ్ఞప్తిని పట్టించుకోకుండా ర్యాలీగా వచ్చి ఎస్పై తల పగలగొట్టారని మండిపడ్డారు.

గతంలో దాడులు, ఇప్పుడు డ్రామాలు : గత వైసీపీ ప్రభుత్వంలో తమపై 322 ఎఫ్ఐఆర్‌లు పెట్టించి, 48 మందిని కిడ్నాప్ చేసి, 160 మందిపై భౌతిక దాడులకు పాల్పడి బలవంతపు ఏకగ్రీవాలు చేసుకున్న చరిత్ర జగన్‌ది కాదా అని భూమిరెడ్డి ప్రశ్నించారు. "నాడు మీరు విత్తిన అరాచక బీజాలే నేడు చెట్టయి మీకు ఎదురుతిరుగుతున్నాయి. బైబిల్‌లో చెప్పినట్లు కత్తి ఎత్తినవాడు కత్తికే నాశనమౌతాడు" అని హెచ్చరించారు. తన ప్రభుత్వంలో సీఎస్‌గా ఉన్న నీలం సాహ్నిని ఎస్ఈసీగా నియమించినప్పుడు జగన్‌కు నిష్పక్షపాత వైఖరి గుర్తుకు రాలేదా అని నిలదీశారు.ఓకూటమి పాలనలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంటే, జగన్ మాత్రం తన కార్యకర్తలను రెచ్చగొడుతూ బలిపశువులను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలను వైసీపీ ఎమ్మెల్యేలు గతంలో వ్యాపారంగా మార్చుకున్నారని, మేయర్ పదవికి రూ.10 కోట్లు, చైర్మన్ పదవికి రూ.5 కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. తాము మాత్రం ప్రజామోదం ఉన్నవారికే టికెట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు సంయమనంతో వ్యవహరిస్తున్నామని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఈ ప్రభుత్వంలో చెల్లదని రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు. ప్రజలను రెచ్చగొడుతున్న జగన్ వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం సుమోటోగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నవంబరు 11

సిద్ధాంతాలను, ప్రజలకు ఇవ్వబోయే హామీలను కూడా విజయసాయి రెడ్డి ఆవిష్కరించారు. కరవు కాటకాలు, కరెంటు కోతలు లేని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిస్తామని, ప్రతి ఎకరాకు రెండు పంటలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికీ ఉచిత విద్యుత్తు, యువతకు 100 శాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, పేద, మధ్యతరగతి కుటుంబాల ఆదాయాలు పెంచి, ఖర్చులు తగ్గించడం వంటి కీలక హామీలను ఆయన ముందుంచారు. 80 ఏళ్లుగా నెరవేరని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి, యువత కోసం "జెన్-జీ నాయకుల తయారీ ఫ్యాక్టరీ"గా తమ పార్టీ పనిచేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.ఎవిజయసాయి రెడ్డి, ఒకప్పుడు వైసీపీ అధినేత జగన్ కు అత్యంత సన్నిహితుడిగా, పార్టీలో కీలక వ్యూహకర్తగా వ్యవహరించారు. గత ఎన్నికల తర్వాత ఆయన వైసీపీకి రాజీనామా చేశారు. ఏదో ఒక ప్రధాన పార్టీలో చేరతారని భావించినప్పటికీ, సొంతంగా పార్టీ ఏర్పాటు చేయడానికే మొగ్గుచూపారు. ఏపీలో విజయసాయి పార్టీ ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

పార్టీని ధిక్కరిస్తే వేటు తప్పదు

స్థానిక ఎన్నికల్లో రెబల్స్‌గా పోటీ చేస్తే చర్యలు తప్పవన్న చంద్రబాబు
తిరుగుబాటు నామినేషన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆదేశం
కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు



ఆంధ్రప్రదేశ్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఆదేశాలను ధిక్కరించి రెబల్స్‌గా పోటీ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు హెచ్చరించారు. ఈరోజు పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తిరుగుబాటు అభ్యర్థులుగా దాఖలు చేసిన నామినేషన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని, కూటమి అధికారిక అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపిక, ప్రచార కార్యక్రమాలను మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. సాధారణ ఎన్నికల్లో సాధించిన ఫలితాల కన్నా మెరుగైన ఫలితాలు స్థానిక ఎన్నికల్లో సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పాలనలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే లక్ష్యంతో, టీడీపీ పోటీ చేస్తున్న 11 కార్పొరేషన్లను 11 వేర్వేరు సామాజిక వర్గాలకు కేటాయించినట్లు వెల్లడించారు. పార్టీ అధికారిక అభ్యర్థులకు బీ-ఫారాలు సకాలంలో అందజేయాలని, పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి బరిలో నిలిచే వారిపై వేటు తప్పదని చంద్రబాబు స్పష్టం చేశారు. "కూటమిగా మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నప్పుడు స్వతంత్రంగా నామినేషన్లు వేయడం సరికాదు. కేటాయించిన స్థానాల్లో మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది" అని స్పష్టం చేశారు. పొత్తులు, సర్దుబాట్ల కారణంగా ఈ ఎన్నికల్లో టికెట్లు దక్కని పార్టీ కార్యకర్తలకు భవిష్యత్తులో నామినేటెడ్ పోస్టులు ఇచ్చి న్యాయం చేస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ ఎన్నికలు పూర్తయ్యే వరకు నేను ముఖ్యమంత్రిగా కాకుండా, కేవలం పార్టీ అధ్యక్షుడిగానే వ్యవహరిస్తా. మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం పార్టీ కార్యకర్తలుగానే పనిచేయాలి. ఈ నెల రోజుల సమయం మనందరి పనితనానికి పరీక్ష. సార్వత్రిక ఎన్నికల్లో సాధించిన 57 శాతం స్ట్రైక్ రేట్‌ను మించి స్థానిక ఎన్నికల్లో విజయం

రాముడి ఆదర్శాలే మనకు స్ఫూర్తి



పిలుపునిచ్చారు. ఢిల్లీలోని ఇంద్రప్రస్థ మైదానంలో జరిగిన రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని, ఈ సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేశారు. దేశాన్ని విభజించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దేశ శత్రువులను గుర్తించి, వారిని ఓడించాలని స్పష్టం చేశారు.

రామరాజ్యం అంటే సుపరిపాలనే : ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "ప్రభు శ్రీరాముడి జీవితం మనందరికీ ఒక గొప్ప ఆదర్శం. ఆయన ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నా, సత్యం, ధర్మం, నీతి మార్గాన్ని ఎన్నడూ వీడలేదు. పట్టాభిషేకం జరుగుతుందన్నప్పుడు పొంగిపోలేదు, వనవాసానికి వెళ్లాల్సి వచ్చినప్పుడు కుంగిపోలేదు. ప్రతి సంక్షోభంలోనూ ధర్మాన్ని నిలబెట్టి, సత్యాన్ని స్థాపించారు. అడవుల్లో ఉన్నప్పుడు నిషాదుడిని ఆలింగనం చేసుకున్నారు, శబరికి గౌరవం ఇచ్చారు. దయ, కరుణ, ప్రేమ, సౌభ్రాతృత్వానికి ఆయన నిలువెత్తు నిదర్శనం" అని కొనియాడారు. రామరాజ్యం అంటే మతపరమైన పాలన కాదని, అది సుపరిపాలనకు ఒక కొలమానం అని ప్రధాని స్పష్టం చేశారు. "రామరాజ్యం అంటే ఎవరిపైనా వివక్ష లేని పాలన. అందరికీ న్యాయం, సమాన అవకాశాలు లభించే పాలన. అధికారం అనేది పరిపాలించడానికి కాదు, ప్రజా సంక్షేమానికే అన్నదే దాని లక్ష్యం. అందుకే ప్రజలను జనార్దనులుగా భావించి, 'నాగరిక్ దేవో భవ' అనే మంత్రంతో మనం ముందుకు సాగాలి," అని ఆయన వివరించారు.

ఆత్మనిర్భరతే మన లక్ష్యం : శ్రీరాముడి జీవితం నుంచి ఆత్మవిశ్వాసం, స్వయం సమృద్ధి అనే గొప్ప పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ అన్నారు. "సంక్షోభం ఎంత పెద్దదైనా, సవాలు ఎంత కఠినమైనదైనా ఇతరులపై ఆధారపడకూడదు. మన శక్తిసామర్థ్యాలను గుర్తించాలి. మన వనరులను విశ్వసించాలి. మన సంకల్పాన్నే శక్తిగా మార్చుకుని, మన పరిశ్రమతోనే పరిష్కారం కనుక్కోవాలి. సముద్రం అడ్డుగా ఉన్నా, లంక దూరంగా ఉన్నా, రాముడు తన సంకల్పంతో ప్రజల సామూహిక శక్తిని ఏకం చేసి, అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. ఇదే స్ఫూర్తితో మనం కూడా ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవాలి" అని పిలుపునిచ్చారు.

దేశ శత్రువులను ఓడించాలి : దేశ గౌరవానికి భంగం కలిగించే శక్తులు, సమాజాన్ని విభజించేవారు, మన సంస్కృతిని ద్వేషించేవారే దేశానికి నిజమైన శత్రువులని, అలాంటి వారిని వదిలేది లేదని ప్రధాని మోదీ తీవ్రంగా హెచ్చరించారు. "విజయదశమి మనకు విజయాన్ని ఇచ్చే పండుగ. శత్రువు ఎంత బలవంతుడైనా, మనం సత్యం, మానవత్వం వైపు నిలబడినప్పుడు అంతిమ విజయం మనదే అవుతుందని ఈ పండుగ మనకు ధైర్యాన్ని ఇస్తుంది. మనమందరం 'రాష్ట్ర ప్రథమ్' (దేశమే ప్రథమం) అనే సంకల్పంతో ఏకతాటిపైకి రావాలి. మన దేశ శత్రువులను గుర్తించి, వారిని ఓడించాలి" అని మోదీ ఉద్ఘాటించారు.

వారసత్వ పరిరక్షణకు ప్రాధాన్యం : దేశ వారసత్వ సంపదను కాపాడుకోవడం ద్వారానే ఆత్మగౌరవం పెరుగుతుందని ప్రధాని తెలిపారు. "గత 12 ఏళ్లలో విదేశాలకు తరలించబడిన 650కి పైగా ప్రాచీన విగ్రహాలను తిరిగి స్వదేశానికి తీసుకువచ్చాం. మన సాంస్కృతిక కేంద్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోంది. అనేక ప్రదేశాలు యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఇది కోట్లాది మంది భారతీయుల సమష్టి సంకల్పానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. ప్రసంగం అనంతరం, వేదికపై రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడి పాత్రలు పోషించిన కళాకారులకు ప్రధాని తిలకం దిద్ది, హారతి ఇచ్చారు. ఆ తర్వాత, ప్రధాని మోదీ సంకేత బాణాన్ని ఎక్కుపెట్టి రావణ, కుంభకర్ణ, మేఘనాథుల దిష్టిబొమ్మల దహనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని గ్రీన్ క్రాకర్స్‌తో ఈ

టెక్నాలజీతో టెన్షన్





టెక్నాలజీ-ఆధ్యాత్మికత సమతుల్యతే కీలకం : తన ప్రసంగంలో టెక్నాలజీ, ఆధ్యాత్మికత ప్రాధాన్యతను చంద్రబాబు ప్రత్యేకంగా వివరించారు. "నేను ఎప్పుడూ టెక్నాలజీ గురించి మాట్లాడతాను. కానీ, టెక్నాలజీ వల్ల టెన్షన్ వస్తుంది. ఆ టెన్షన్ పోవాలంటే ఏకైక మందు స్పిరిచ్యువాలిటీ. ప్రపంచాన్ని జయించే టెక్నాలజీ మనకు సొంతం కావచ్చు, కానీ ఆధ్యాత్మికతతో మన మనసును మనం జయించుకునే అవకాశం లభిస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గించి, మానసిక ఉల్లాసాన్ని పెంచడానికి ఇలాంటి ఉత్సవాలు చాలా అవసరం" అని సీఎం వివరించారు. ఆధునిక జీవితంలో ఉరుకులు పరుగుల మధ్య, గంటల తరబడి సోషల్ మీడియా రీల్స్ చూస్తూ గడుపుతున్న నేటి తరానికి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.




గతానికి, ఇప్పటికీ తేడా ఇదే : గత ప్రభుత్వ హయాంలోని పరిస్థితులను, ప్రస్తుత వాతావరణాన్ని చంద్రబాబు పోల్చిచూపారు. "రెండేళ్ల కిందట రాష్ట్రంలో ఉత్సవాలే లేవు. ఎటుచూసినా భయం, అశాంతి, ఎన్నో ఇబ్బందులు ఉండేవి. కానీ ఈరోజు ప్రజలు స్వేచ్ఛగా, ఆనందంగా పండుగలు చేసుకుంటున్నారు. ఇదే మార్పు," అని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలకు వెళ్లే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఇది తనకు ఎంతో గర్వకారణమని తెలిపారు.

ఆరోగ్యకర, సంపన్న, సంతోషకర సమాజమే లక్ష్యం : ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, యువతకు ఉపాధి కల్పనతో పాటు సుపరిపాలన ద్వారా ప్రజల పనులను సులభతరం చేస్తోందని చంద్రబాబు తెలిపారు. "పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం ఆశీస్సులు ఇవ్వాలని దుర్గమ్మ తల్లిని కోరాను. ఈ రాష్ట్రంలో ఆరోగ్యకరమైన, సంపన్న, సంతోషకర సమాజం (హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ) ఉండాలన్నదే నా ఆకాంక్ష. అందరూ ఆనందంగా, ఆరోగ్యంగా, ఆర్థికంగా బలంగా ఉండాలి. ఇటీవలే విజయవాడలో కొన్ని వేల మంది సమస్యలను ఒకేసారి పరిష్కరించాం" అని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలోని అన్ని పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి ఉత్సవాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. మన కళలను, సాంప్రదాయాలను, ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముందుకువచ్చే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



విజయవాడ పేరు ప్రపంచంలో మార్మోగే విధంగా ఉత్సవాలను నిర్వహించిన నగరవాసులను "శభాష్ విజయవాడ" అంటూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం ఎంత ప్రభావం చూపిందంటే, ఇద్దరు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులతో పాటు సాక్షాత్తు దేశ అధ్యక్షురాలు కూడా ఇక్కడికి వచ్చే



ఏపీ మున్సిపల్ ఎన్నికలు

సభ్యుల పదవులకు ఈ ఎన్నికలు జరగనున్నాయి. వివరాల్లోకి వెళితే, రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్ పదవుల కోసం మొత్తం 286 నామినేషన్లు ఆమోదం పొందాయి. వీటిలో అధికార ఎన్డీయే కూటమిలోని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) 46, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ 8, బీజేపీ 4 నామినేషన్లు దాఖలు చేశాయి. ఇక వైసీపీ తరఫున 47 మంది, వైఎస్ షర్మిల నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ నుంచి 35 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మరో 93 మంది స్వతంత్రులు కూడా మేయర్ పదవికి పోటీ పడుతున్నారు. రాష్ట్రంలోని 86 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ పదవుల కోసం దాఖలైన 1,027 నామినేషన్లలో 927 సక్రమంగా ఉన్నట్లు తేలింది. వీటిలో టీడీపీ నుంచి 246, జనసేన నుంచి 84, బీజేపీ నుంచి 20 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని వైసీపీ నుంచి అత్యధికంగా 277 మంది, కాంగ్రెస్ నుంచి 76 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఇక వార్డు సభ్యుల విషయానికి వస్తే, కార్పొరేషన్లలోని 922 వార్డులకు గాను 7,610 నామినేషన్లు ఆమోదం పొందాయి. వీటిలో టీడీపీ నుంచి 2,752, జనసేన నుంచి 972, బీజేపీ నుంచి 332, వైసీపీ నుంచి 2,129, కాంగ్రెస్ నుంచి 194 నామినేషన్లు ఉన్నాయి. అదేవిధంగా, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలోని 2,988 వార్డు సభ్యుల పదవుల కోసం ఏకంగా 15,196 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. వీటిలో టీడీపీ 6,032, జనసేన 1,290, బీజేపీ 508, వైసీపీ 5,497, కాంగ్రెస్ 191 నామినేషన్లు దాఖలు చేశాయి. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత తుది అభ్యర్థుల జాబితా వెలువడనుంది.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
22 -10-2026

ఎంపీటీసీ నామినేషన్ వద్ద హైడ్రామా

పోలీసులు కాళ్లపై పడి ప్రాధేయపడిన వైకాపా నేతలు

మా నామినేషన్ వేసుకుంటాం మహాప్రభో

నామినేషన్ పత్రాలను సంచివేశారని కూటమి నాయకులపై మండిపాటు

పులివెందుల మన జనప్రగతి అక్టోబర్ 21:-



ఎంపీటీసీ నామినేషన్ వద్ద హైడ్రామా నెలకొంది స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వేల బుధవారం స్థానిక పులివెందుల ఎంపిడిఓ కార్యాలయం వద్ద కొద్దిసేపు హై టెన్షన్ వాతావరణం నెలకొన్నది నామినేషన్ వేయడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీలు అభ్యర్థులు రావడం జరిగింది పోలీసులు వారిని కొద్దిసేపు అడ్డగించడం జరిగింది వరిస్థితులు తక్కువ పడినంతవరకు కొద్దిసేపు వేసి ఉండాలని పోలీసులు తెలపడంతో దీనికి నామినేషన్ వేయడానికి వచ్చిన వారు పోలీసులతో వాదించడం జరిగింది

మా నామినేషన్ వేసుకుంటాం మహాప్రభో

మా నామినేషన్లు వేసుకుంటూ మహాప్రభువు మమ్మల్ని వదిలేయండి అంటూ పోలీసులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వదలాదారు మేము ఇప్పుడు టిడిపి వారితో ఎన్నికల బరిలో ఉన్నామా లేక పోలీసుల తో ఎన్నికల బరిలో ఉన్నావా అర్థం కాలేదని వారు వాపోయారు ప్రశాంతమైన వాతావరణంలో మేము ఎన్నికలు నామినేషన్ వేయడానికి వెళుతుంటే మీరు అడ్డగించడం ఏమిటి లేవు అభ్యర్థులను మరియు వారిని బలపరిచే వ్యక్తులు మాత్రమే వెళుతుంటే మీరు అడ్డు చెప్తున్నా వారు కూటమి పార్టీ చెందినవారు వందలాది మంది ఎన్నికల నిబంధనలను పక్కనపెట్టి 100 మీటర్ల లోపే అంతమంది ఉంటే వారికే అడ్డంకులు మాకు ఎలా వచ్చాయని పోలీసులతో గట్టిగా దిగారు

పోలీసులు కాళ్లపై పడి ప్రాధేయపడిన వైకాపా నేతలు

నామినేషన్ వేసేందుకు పోలీసులు అడ్డగించడంతో మమ్మల్ని మా నామినేషన్ ప్రశాంతమైన వాతావరణంలో వేసుకునేందుకు ఎందుకు వెళ్ళనీలేదు కనీసం మీ కాళ్ళ మీద అయినా పడితే మీకు కనీసం కనికరమైన కలుగుతుందా అంటూ పోలీసులు కాలుని పట్టుకుంటూ ముందుకు సాగారు అయినప్పటికీ పరిస్థితులు సరిగా లేవు మీరు ఇప్పుడే లోపలికి వెళ్లేందుకు వేచి ఉండాల్సిందే అని పోలీసులు చెప్పడం జరిగింది కనీసం మీ కాళ్ళ మీద పడిన దానికైనా మమ్మల్ని లోపలికి పంపించండి అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రెడ్డి తో పాటు పలువురు పోలీసులతో వాదించారు

నామినేషన్ పత్రాలను సంచివేశారని కూటమి నాయకులపై మండిపాటు

నామినేషన్ వేయడానికి వెళ్ళిన వారికి పై టిడిపి గుండాలు బలవంతంగా మా నామినేషన్ పత్రాలు తీసుకొని చేయడం జరిగింది ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పాల్గొని ఎందుకు ప్రతి ఒక్కరికి హక్కు ఉంటుంది ఇప్పుడు కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇంత దౌర్జన్యం చేసే పరిస్థితి ఉన్నప్పుడు ఎన్నికలకు ఎందుకు పిలుపునిచ్చారు ఈ తతంగం ఎందుకు అని వారు సూక్తిగా ప్రశ్నించారు ముందు కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొన్నప్పటికీ చివరికి పోలీసులు ఎన్నికల నామినేషన్ వేసి అభ్యర్థులను మరియు వారికి బలపరిచే అభ్యర్థులను ఎన్నికల నామినేషన్ కేంద్రానికి అనువర్తించడం జరిగింది అయినప్పటికీ నామినేషన్



కేంద్రానికి వెళ్లిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల నామినేషన్ పత్రాలు తీసుకొని వాటిని సించి వేసినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించారు



భవిష్యత్తులో ఆ పార్టీ వస్తే ఇంతకు రెండింతలు మూల్యం చెల్లించుకోవాల్సిన వస్తుందని వారు కూటమి నాయకులు హెచ్చరించారు

నామినేషన్ వేల గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

రామాపురం ఎస్ఐ. శివ కుమార్.

రామాపురం మన జనప్రగతి అక్టోబర్ 21:-

స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ, జడ్పీటిసి నామినేషన్ల ప్రక్రియ 21 బుధవారం నుండి జరుగుతున్న దృశ్య నామినేషన్లు శాంతియుతంగా సజావుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని రామాపురం ఎస్ఐ శివకుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా ఎంపీడీవో కార్యాలయం పరిసర ప్రాంతాల్లో 200. మీటర్ల పరిధిలో అనుమతి లేని వ్యక్తులు భూమికూడిన గొడవలు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అంతేకాకుండా అభ్యర్థులు రాజకీయ పార్టీలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరు ఎవరిని బెదిరింపు చర్యలకు పాల్పడరాదని అంతా సజావుగా జరగాలని అన్నారు.
నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసు యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు



బౌద్ధ ధర్మంతోనే ప్రపంచ శాంతి

అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య

హనుమకొండ,మన జనప్రగతి అక్టోబర్ 21 :-

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, కరుణ, మానవీయ విలువలను ఆచరించే బౌద్ధ ధర్మంతోనే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య అన్నారు. అశోక విజయదశమి సందర్భంగా మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ బౌద్ధ ఆరామం వద్ద నిర్వహించిన ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అమితమైన కోరికలను తగ్గించుకొని తోటి మనుషులను సమానత్వంతో చూడాలని గౌతమ బుద్ధుడు బోధించారని, బౌద్ధ ధర్మాన్ని ఆచరించడం ద్వారా కుల, మత వివక్షలకు తావులేని సమసమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జన్ను పద్మ, బొల్లె సాంబయ్య, ఏనుట్ల రవీందర్, ఎర్ర శోభన్ బాబు, బంగారు బాబు, మేకల సుమన్, సురేష్, బూజు గుండ్ల శ్రీనివాస్, మంత్రి చాణిక్య, బీరం రాము, దేవరాజుగట్టు శ్రీనివాస్, భరత్, మాయవతి, ప్రసాద్, ప్రకాష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



పదవి అధికారం కాదు.. ప్రజలకు సేవ చేసే బాధ్యత

తూగుట్ల మధుసూదన్ రెడ్డి

పులివెందుల అర్బన్ మన జనప్రగతి అక్టోబర్ 21:-

పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో తెలుగుదేశం కూటమి ప్రచారం హోరెత్తుతోంది. తొలిరోజు లక్ష్మీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలతో ప్రచారానికి శ్రీకారం చుట్టిన కూటమి నేతలు,బుధవారం మిట్టమల్లేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి గుంతబజార్ పరిధిలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. టీడీపీ చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీతాకుమారి తరపున ఆమె భర్త తూగుట్ల మధుసూదన్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి ఓటర్లను కలుస్తూ మద్దతు కోరారు.?ఈ సందర్భంగా తూగుట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ పదవి అంటే కేవలం అధికారం చెలాయించడం కాదని,ప్రజల సమస్యలు పరిష్కరించే ఒక ఉన్నతమైన సేవా బాధ్యత అని స్పష్టం చేశారు.
మున్సిపల్ కార్యాలయానికి వచ్చే సామాన్య పౌరులకు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,భవన నిర్మాణ అనుమతుల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శక సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.పట్టణంలో ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్న రోడ్లు,డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు,పార్నపల్లి ప్రాజెక్టు ద్వారా పట్టణంలోని ప్రతి ప్రాంతానికి నిరంతర తాగునీరు అందిస్తామని భరోసా ఇచ్చారు.మున్సిపాలిటీలోని మొత్తం 40 వార్డులకు గాను ఇప్పటికే దాదాపు 20 వార్డులను ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నామని,మిగిలిన 20 వార్డులతో పాటు చైర్మన్ స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లోనూ కూటమి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నామని,
పులివెందుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న టీడీపీ కూటమి అభ్యర్థులను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



పులివెందుల లో టెన్షన్ టెన్షన్

వైసిపి అభ్యర్థుల ఇండ్లపై పై దాడి

2 బైకులు, 2 లారీ దగ్ధం

పులివెందుల మన జనప్రగతి అక్టోబర్ 21:-





వైసిపి వైసిపి అభ్యర్థుల ఇండ్లపై దాడి చేసి రెండు బైకులు, రెండు లారీని దగ్ధం చేశారు. పులివెందులలో మంగళవారం అర్ధరాత్రి మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా నామినేషన్ వేసిన నిరంజన్ రెడ్డి, అంజనప్ప ఇళ్లపై దాడి చేశారు. నిరంజన్‌రెడ్డి ఇంటిపై బీరు బాటిళ్లతో దాడి చేసిన ఇంటి ముందు ఉన్న రెండు లారీ తగలబెట్టారు. అంజనప్ప ఇంటి వద్ద మోటార్ బైక్ ను, మరో అభ్యర్థి శ్రీరాములు ఇంటి వద్ద బైకును కాల్చివేశారు. వరస సంఘటనలతో పట్టణంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎప్పుడు ఏం జరుగుతుందని ప్రజలు భయం గుప్పట్లో బయటికి వస్తున్నారు. గత 15 సంవత్సరాల నుంచి ప్రశాంతంగా ఉండే పులివెందులలో మళ్లీ ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ప్రజలు బయటికి రావాలంటే భయపడే పరిస్థితి ఉంది.

ఎంపీటీసీ నామినేషన్లకు తొలిరోజు రెండు దరఖాస్తులు

ఎర్రబల్లి, అచ్చువెల్లి స్థానాలకు టీడీపీ అభ్యర్థుల నామినేషన్లు

పులివెందుల, మన జనప్రగతి అక్టోబర్ 21 :-

ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా తొలిరోజు పులివెందుల ఎంపీడీవో కార్యాలయంలో రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. ఎర్రబల్లి ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా శ్యామలాదేవి, అచ్చువెల్లి ఎంపీటీసీ స్థానానికి మహమ్మద్ షరీఫ్ నామినేషన్లు సమర్పించారు.
నామినేషన్ల దాఖలుకు ఇంకా రెండు రోజుల గడువు ఉండటంతో రానున్న రోజుల్లో వివిధ పార్టీల నుంచి మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.
నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తంరాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.





కడప అమీన్‌పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలకు ఏర్పాట్లు

ఈ నెల 25 నుంచి 29 వరకు వేడుకలు

29న శివమణి సంగీత కార్యక్రమం

కడప, మన జనప్రగతి అక్టోబర్ 21:- ప్రపంచ ప్రసిద్ధి చెందిన కడప అమీన్‌పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలు ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు ముషాయిరా హాలులో ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఐదు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉండటంతో ఏర్పాట్లను ముమ్మరం చేశారు.
ఉత్సవాల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 25న గంధం మహోత్సవం, 26న ఉరుసు మహోత్సవం, 27న 82వ ముషాయిరా కార్యక్రమం, 28న సమాఖాని కార్యక్రమం నిర్వహించనున్నారు. 29న పీఠాధిపతి ఊరేగింపు (జూలూస్) కార్యక్రమం జరగనుంది. అదే రోజు రాత్రి కడప గోకుల్ సర్కిల్ వద్ద ప్రముఖ సంగీత విద్వాంసుడు శివమణి సంగీత కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.
ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్గా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రత కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. అగ్నిప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక శాఖ అధికారులు చర్యలు చేపట్టనున్నారు.
భక్తుల రాకపోకలకు అనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించేందుకు రవాణా శాఖ అధికారులు ఏర్పాట్లు చేయనున్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించనుండగా, మున్సిపల్ సిబ్బంది దర్గా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయనున్నారు. భక్తులకు తాగునీటి సౌకర్యంతో పాటు వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయనున్నారు. ఉరుసు ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
22-10-2026

పులివెందుల జడ్పీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా బొంగాల భారతి యాదవ్ నామినేషన్

పులివెందుల, మన జనప్రగతి అక్టోబర్ 21 :- పులివెందుల మండల జడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొంగాల భారతి యాదవ్ బుధవారం కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు నామినేషన్ పత్రాలను సంబంధిత ఎన్నికల అధికారికి అందజేశారు.



పులివెందుల మండలం ఈ. కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మొత్నాతలపల్లె గ్రామానికి చెందిన యాదాటి బాలగంగాధర యాదవ్ భార్య అయిన బొంగాల భారతి యాదవ్‌కు టీడీపీ తరఫున పోటీ చేసే అవకాశం కల్పించారు. పులివెందుల జడ్పీటీసీ స్థానం బీసీ మహిళకు కేటాయించడంతో పార్టీ ఈ నిర్ణయం తీసుకున్నారు
ఆమె భర్త యాదాటి బాలగంగాధర యాదవ్ గతంలో కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్‌గా పనిచేశారు. నామినేషన్ అనంతరం బొంగాల భారతి యాదవ్ మాట్లాడుతూ, తనపై కూటమి నాయకులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు, మన జనప్రగతి అక్టోబర్ 21:- జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ, కర్నూలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ పత్రాలు, అభ్యర్థుల వివరాలు, ప్రతిపాదకుల సంతకాలు, ధ్రువపత్రాలు, సెక్యూరిటీ డిపాజిట్లను నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. నామినేషన్లకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, నిర్దేశిత విధానాలను పాటించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, నామినేషన్ల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

లింగాల మండలంలో 2ఎంపీటీసీ స్థానాలకు టిడిపి నామినేషన్లు

లింగాల మన జనప్రగతి అక్టోబర్ 21:- మండల పరిధిలో నవంబర్ 3 వ తేదీ జరగబోయే తొమ్మిది ఎంపిటిసి స్థానాలకు బుధవారం (21) నామినేషన్ల కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఇప్పట్ల ఎంపీటీసీ స్థానానికి టిడిపి అభ్యర్థిగా పందిళ్ళపల్లి మనోహర్ రెడ్డి, కామసముద్రం ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా దేవిరెడ్డి(దొండ్లవాగు) సంజీవరెడ్డి నామినేషన్లు వైకాపా చెందిన ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు వైకాపా కార్యకర్తలు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని లింగాల,పులివెందుల రహదారిపై బైఠాయించి తమను నామినేషన్లు వేసేందుకు ఆర్వో కార్యాలయానికి పంపాలని నినాదాలు చేశారు. అయినప్పటికీ పోలీసులు వైకాపా ఎంపీటీసీ అభ్యర్థులను ఆర్వో కార్యాలయానికి పంపకపోవడంతో వెనుతిరిగి వెళ్లారు.
ఆర్వో కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు:



దాఖలు చేసినట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి సుహాసిని తెలిపారు.
రోడ్డుపై బైఠాయించిన వైకాపా ఎంపీటీసీ అభ్యర్థులు: మండల పరిధిలోని 9 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయుటకు సిద్ధంగా ఉన్న ఆయాగ్రామాలకు చెందిన వైకాపా పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు బుధవారం ఉదయం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో 9ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల కార్యక్రమం బుధవారం నుంచి మొదలవడంతో పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆదేశాల మేరకు పులివెందుల రూరల్ సీఐ శాంతి లాల్, లింగాల ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి ఎలాంటి హింసాయుత సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

కూటమి అరాచకాలతో ప్రజాస్వామ్యం ఖూనీ

ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

వైసీపీ నేతలే టార్గెట్‌గా దాడులు,ఆస్తుల ధ్వంసం

పులివెందులలో భయానక వాతావరణం

పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం

పులివెందుల అర్బన్ మన జనప్రగతి అక్టోబర్ 21:- రాష్ట్రంలో కూటమి నాయకుల తీరు ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అపహాస్యం చేసేలా ఉందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైసీపీ నేతలు,వారి ఆస్తులే లక్ష్యంగా దాడులు,
దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఎంపీ ఆరోపించారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.గత వారం రోజులుగా పులివెందులతో పాటు పరిసర ప్రాంతాల్లో కూటమి నేతలు బరితెగించి దాడులు చేస్తున్నారని అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. నామినేషన్ వేయాలన్నా, పరిశీలన పూర్తి కావాలన్నా అభ్యర్థులు యుద్ధం చేయాల్సిన దారుణ పరిస్థితులు నెలకొన్నాయని వీటన్నింటినీ అధిగమించినా, స్వేచ్ఛగా క్షేత్రస్థాయిలో ప్రచారం చేసుకునే వాతావరణం లేకుండా పోయింది అని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు.
నాలుగు రోజుల క్రితం పులివెందులలో ఒక చికెన్ సెంటర్‌ను తగలబెట్టిన దృశ్యాలు స్పష్టంగా ఉన్నప్పటికీ,ఇప్పటివరకు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు.ఆ షాపును కాల్చివేసింది టీడీపీ నేతలు ఆక్కులగారి విజయ్‌కుమార్ రెడ్డి,షామీర్ అని స్పష్టమైన ఆధారాలున్నా పోలీసులు ఎందుకు అరెస్టు చేయడం లేదని నిలదీశారు.అలాగే కౌన్సిలర్ అభ్యర్థి నిరంజన్ రెడ్డికి చెందిన ట్రక్కులను కాల్చివేశారని మరో అభ్యర్థి బైక్‌ను తగలబెట్టి ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించే ప్రయత్నం చేశారని తెలిపారు.స్థానికులు మేల్కోవడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారని వివరించారు.పోలీసులే స్వయంగా దగ్గరుండి ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నారనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అవినాష్ రెడ్డి మండిపడ్డారు.అధికార యంత్రాంగం ఇంతలా అధికార పార్టీకి ఊడిగం చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?



ఒకరిద్దరిపై దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తే,వైసీపీ శ్రేణులు వెనక్కి తగ్గుతాయని కూటమి నేతలు భావిస్తున్నారని నామినేషన్ కేంద్రం వద్ద జరిగిన ఘటనపై సంబంధం లేని దాదాపు 900 మంది వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారు అని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు.?ఈ సమావేశంలో వైఎస్ మనోహర్ రెడ్డితో పాటు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి

ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

అభివృద్ధి, సంక్షేమంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది

కడప మన జనప్రగతి అక్టోబర్ 21:- కడప నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. సుప్రీంకోర్టుకు వైసీపీ వెళ్లిన నేపథ్యంలో వచ్చిన తీర్పు, ఆ పార్టీ చేస్తున్న ప్రచారాల మధ్య తేడాను ప్రజలు గమనించాలని అన్నారు. ఎన్నికల సమయంలో 19 చోట్ల దాడులు జరిగాయని వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించిందని, దీనిపై ఎన్నికల సంఘాన్ని న్యాయస్థానం వివరణ కోరిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏకగ్రీవాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు. ఎంపీ అవినాష్ రెడ్డి అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆదినారాయణ రెడ్డి హితవు పలికారు. గతంలో రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చారని, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల అభివృద్ధిని అడ్డుకున్నారని జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం, మద్యం కుంభకోణం, జగనన్న కాలనీల పేరుతో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. చంద్రబాబును సైతం అరెస్టు చేసిన గత ప్రభుత్వ తీరును తప్పుబట్టారు.
రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ అభివృద్ధిని సహించలేక వైసీపీ నేతలు అసత్య ప్రచారాలకు దిగుతున్నారని ఆరోపించారు.
సానుభూతి కోసం వైసీపీ కపట నాటకాలు: బీటెక్ రవి
పులివెందులలో అల్లర్లకు ఎంపీ అవినాష్ రెడ్డే కారణమని ఆరోపణ



వైసీపీ నేతలపై విమర్శలు చేశారు. పులివెందులలో టీడీపీ నాయకులు టిప్పర్లకు నిప్పు పెట్టించారని ఎంపీ అవినాష్ రెడ్డి ఆరోపించడం సరికాదన్నారు. కేవలం సానుభూతి పొందేందుకే వైసీపీ నేతలు దాడులు చేయించుకుని, తిరిగి కొత్త నాటకాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. కడపలో వైసీపీ మేయర్ అభ్యర్థి ఇంటిపై దాడి జరిగిందంటూ చేస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ, ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని చూపించాలని డిమాండ్ చేశారు. ఫుటేజీ చూపించాలని అడిగితే ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు.
ఎంపీ అవినాష్ రెడ్డి ఎక్కడ అడుగుపెడితే అక్కడ విధ్వంసకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. పులివెందులలో జరిగిన అల్లర్లకు ఆయనే కారణమని బీటెక్ రవి విమర్శించారు. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, ఎంపీ అవినాష్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వేంపల్లెలో ఎంపీటీసీ నామినేషన్లకు శ్రీకారం


15 స్థానాలకు 22 నామినేషన్లు దాఖలు

తొలిరోజు కూటమి అభ్యర్థులే నామినేషన్లు

వైకాపా నేతలకు అడ్డంకులు..పోలీసులతో వాగ్వాదం

వేంపల్లె మన జనప్రగతి అక్టోబర్ 21:- వేంపల్లె మండలంలో బుధవారం ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మండలంలో 18 స్థానాలు ఉండగా, 15 స్థానాలకు ఎనిమిదో స్థానానికి జనసేన తరఫున చలపతి సతీమణి, పదో స్థానానికి షేక్ రజియా నామినేషన్లు దాఖలు చేశారు. బక్కన్నగారిపల్లెకు గుండె మనోజ్ నాయుడు, ముత్తుకూరుకు రామిరెడ్డి నాగలక్ష్మమ్మ, అలవలపాడుకు బాలస్వామిరెడ్డి, అన్నారెడ్డి జ్యోతి, అన్నారెడ్డి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఇడుపులపాయకు షేక్ సలీమా, కత్తులూరుకు మలకాని సుభాషిణి నామినేషన్లు సమర్పించారు. తాళ్లపల్లి స్థానానికి కూడా నామినేషన్ దాఖలైంది. వేంపల్లె మూడు, తొమ్మిది, అలిరెడ్డిపల్లె స్థానాలకు నామినేషన్లు పడలేదు.
వైకాపా నేతలు మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డి, ఆర్. శేను, కల్లూరు చంద్ర ఓబుల్‌రెడ్డి, రాచనేని వేణుగోపాల్ తదితరులు ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోగా, సీఐ నరసింహులు అడ్డుకున్నారు. 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నాయని తెలిపారు. కూటమి నాయకులకు వర్తించని నిబంధనలు తమకే ఎందుకని వైకాపా నేతలు ప్రశ్నించారు. గురువారం నామినేషన్లు వేసేలా ఉన్నతాధికారులతో మాట్లాడతామని సీఐ హామీ ఇవ్వడంతో వారు వెనుదిరిగారు.





22 నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ, బీజేపీ, జనసేన అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. తొలిరోజు వైకాపా అభ్యర్థులు నామినేషన్లు వేయలేదు. బీదాలమిట్టలోని ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ చేపట్టారు.
నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు
వేంపల్లె మొదటి స్థానానికి టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, రెండో స్థానానికి మహమ్మద్ ఇనాయతుల్లా, నాలుగో స్థానానికి గోగుల మారుతి, ఐదో స్థానానికి బీజేపీ నేత సుష్మ, ఆరో స్థానానికి నామా వేమకుమార్, ఏడో స్థానానికి బత్తల అంజనమ్మ,
భోజనం నేలపాలు చేశారని ఆరోపణ
మరోవైపు గండి రోడ్డులోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో వైకాపా నాయకులు, కార్యకర్తల కోసం సిద్ధం చేసిన భోజనాన్ని కొందరు నేలపాలు చేశారని ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనకు టీడీపీ నాయకులే కారణమని వైకాపా నేతలు ఆరోపించగా, దీనిపై స్వతంత్ర నిర్ధారణ అందుబాటులో లేదు

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
22 -10-2026

వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థి ఇంటి వద్ద బైక్‌కు నిప్పు

పులివెందుల అర్బన్ మన జనప్రగతి అక్టోబర్ 21:

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో బుధవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. 27వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మీ అనురాధ



కౌశిక్ నాయకుడు శ్రీరాములు నివాస ఆవరణలో పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనం (టూవీలర్ బైక్)పై గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు అంటించారు.?బుధవారం పగటిపూటే ఒక్కసారిగా మంటలు చెలరేగడం గమనించిన కుటుంబ సభ్యులు,స్థానికులు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ,బైక్ తీవ్రంగా దగ్ధమైంది.ఎన్నికల నేపథ్యంలో తమను భయభ్రాంతులకు గురిచేసేందుకే టీడీపీ వర్గీయులు ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని బాధితులు తీవ్ర అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పట్టపగలే ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు దిగడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసుకుని,పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు.ఈ ఘటనతో స్థానికంగా రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

భాకరాపేట 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ కె. ఆనందరెడ్డి

సిద్ధవటం, మన జనప్రగతి అక్టోబర్ 21: – దేశ రక్షణలో, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించి అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని భాకరాపేట 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ కె. ఆనందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం భాకరాపేటలోని 11వ పోలీసు బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమాండెంట్ కె. ఆనందరెడ్డి అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ఈ ఏడాది అమరులైన పోలీసుల పేర్లను చదివి వినిపిస్తూ వారి త్యాగాలను స్మరించుకున్నారు. దేశంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ అత్యంత కీలకంగా వ్యవహరిస్తోందని, అసాంఘిక శక్తులను అణచివేసే క్రమంలో పోలీసులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. చైనా దళాలతో పోరాటంలో ప్రాణాలర్పించిన సీఆర్‌పీఎఫ్ సిబ్బంది వీరోచిత పోరాటం పోలీసు బలగాలన్నింటికీ ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. అమరుల సేవలను భావితరాలకు తెలియజేయడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అండగా నిలవడం తమ ప్రథమ బాధ్యతని కమాండెంట్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అమరవీరుల కుటుంబ సభ్యులకు తమ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. వారికి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుదర్శనరెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, అమరవీరుల కుటుంబ సభ్యులు, బెటాలియన్ సిబ్బంది మరియు నూతనంగా నియమితులైన పోలీసు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



సిద్ధవటంలో ప్రశాంతంగా ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ

సిద్ధవటం, మన జనప్రగతి అక్టోబర్ 21:– రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు సిద్ధవటం మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. మొదటి రోజు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మండలంలోని మొత్తం 11ఎంపీటీసీ స్థానాలకు గాను, మాచుపల్లి ఎస్సీ జనరల్ ఎంపీటీసీ స్థానానికి ఇరువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కోటపాటి మధు, కేశపాటి రామయ్య తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. అక్టోబర్ 21 నుండి 23 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. నామినేషన్ల ప్రక్రియను రాజంపేట డి.ఎస్.పి వెంకటరామయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని కోరారు. ఎవరైనా గొడవలు సృష్టిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ఎస్సై హారిక మరియు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



బొమ్మనహాల్‌లో జోరుగా నామినేషన్లు

ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు టీడీపీ, వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లు

బొమ్మనహాల్ మన జనప్రగతి అక్టోబర్ 21:–

బొమ్మనహాల్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దర్గా హొన్నూరు–1 ఎంపీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా వి.ఎల్. రామాంజినేయులు తనయుడు వి.ఎల్. దినేష్ బాబు తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు కొత్తపల్లి మల్లికార్జున, సీనియర్ నాయకుడు కొత్తపల్లి తిమ్మరాజు, జడ్పీటీసీ అభ్యర్థి కొత్తపల్లి మహేంద్ర, మండల కన్వీనర్ కె. మల్లన్న, మాజీ సర్పంచ్ వై. కేశప్ప తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే బొమ్మనహాల్ మండల జడ్పీటీసీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎం.సి.హెచ్. రాజ్‌కుమార్ అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కందేపల్లి రమేష్, నేమకల్లు మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాల్గొన్నారు.నేమకల్లు గ్రామ ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా కురుబ తులసిమ్మ బుధవారం ఉదయం 10.59 గంటలకు బొమ్మనహాల్ మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో నేమకల్లు మాజీ సర్పంచ్ పరమేశ్వర్, వైఎస్సార్‌సీపీ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు జగన్, గ్రామ అధ్యక్షుడు పూజారి రామాంజినేయులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా, బొమ్మనహాల్ మండల జడ్పీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ కొత్తపల్లి మహేంద్ర నామినేషన్ దాఖలు చేయనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సూచనల మేరకు నామినేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ



వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కొత్తపల్లి మహేంద్ర కోరారు.

వైసీపీ అభ్యర్థులపై దాడులు చేయడం తగదు

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి

సిద్ధవటం మండల వైసీపీ నేతలు

కడప మన జనప్రగతి అక్టోబర్ 21:–

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై కూటమి నాయకులు దాడులకు పాల్పడటం, నామినేషన్ పత్రాలను చించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సిద్ధవటం మండల వైసీపీ నాయకులు మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి ప్రజల తీర్పుతో గెలవాలే తప్ప, ప్రతిపక్ష అభ్యర్థులను అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.మండలంలోని మాచుపల్లి గ్రామంలో పోటీలో ఉన్న ఎంపీటీసీ అభ్యర్థులు, స్థానిక వైసీపీ నాయకులు బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్ధవటంలో నామినేషన్ వేసి తిరిగి వెళ్తున్న వైసీపీ అభ్యర్థులను టీడీపీ నాయకులు అడ్డుకొని దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. నామినేషన్ పత్రాలను చించడం, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలను తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో పోటీ చేసి గెలవాలని, అక్రమంగా ప్రతిపక్ష అభ్యర్థులను అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. ఇదే విధంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇతర ప్రాంతాల నుంచి జనాలను తీసుకురావడం సబబు కాదని పేర్కొన్న వైసీపీ నాయకులు, అవసరమైతే తమ గ్రామాల నుంచి వందలాది మంది వైసీపీ సానుభూతిపరులను సమీకరించే సత్తా తమకు ఉందని అన్నారు. ఎన్నికల



ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో మండల మాజీ ఎంపీపీ నారపురెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం కార్యదర్శి ఏ. కుల రాజేశ్వరి రెడ్డి, మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

కర్నూలు బ్యూరో మన జనప్రగతి అక్టోబర్ 21:–

విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మన భాధ్యత , వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంధర్భంగా బుధవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పెరేడ్ నిర్వహించారు.

కర్నూలు ఎస్పీ స్మృతి పరేడ్ కు హజరై, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లోని ఆక్సాయ్ చిన్ హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా బలగాలతో వీరోచితంగా పోరాడి 10 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులయ్యారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారుదేశవ్యాప్తంగానే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో , కర్నూలు జిల్లా పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతాల్లో నక్సలిజం, తీవ్రవాద వ్యతిరేక పోరాటాల్లో పలువురు పోలీసులు ప్రాణాలను త్యాగం చేశారన్నారు.పోలీసు శాఖ ఎల్లవేళలా అమరుల కుటుంబాలకు అండగా నిలుస్తుందన్నారు.

దసరా , దీపావళి వంటి పండుగలు , విశేష దినాల్లో కూడా కుటుంబాలకు దూరంగా ఉంటూ, అహర్నిశలు విధి నిర్వహణకే అంకితమయ్యే పోలీసుల సేవలను అభినందిస్తున్నామన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది తమ విధులను నిజాయితీగా, నిబద్ధతతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2025 నుండి ఆగస్టు 2026 నాటికి భారత దేశ వ్యాప్తంగా 154 మంది పోలీసులు



పోలీసుల పేర్లను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా చదివి వినిపించారు. వారందరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. అమర వీరుల (యుడి వెంకటేశ్వర్లు, అబ్దుల్ కరీం, కె. రాముడు) కుటుంబాల వారిని శాలువ, పూల మాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు దుర్గప్రసాద్, రాఘవేంద్ర, ప్రసాద్,డిపిఓ ఎఓ జగన్నాథరావు, పోలీసు వేల్ఫేర్ డాక్టర్ శ్రీమతి స్రవంతి, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది, పోలీసు అమరవీరుల కుటుంబాల వారు పాల్గొన్నారు.

పులివెందులలో వైభవంగా ముగిసిన నవరాత్రి వేడుకలు

కన్నుల పండుగగా గ్రామోత్సవం,శమీ వృక్ష పూజలు,పాన్పు సేవ

పులివెందుల అర్బన్ మన జనప్రగతి అక్టోబర్ 21

పులివెందుల పట్టణ పరిధిలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగవంగా వైభవంగా నిర్వహించగా పదవరోజు రోజున అమ్మవారు విజయలక్ష్మి ఓంకారంలో దర్శనం అనంతరం శమీ వృక్ష పూజలు మరియు గ్రామోత్సవం కనుల పండుగ నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో భాగంగా పులివెందులలోని అమ్మవారి చాలా కన్యకా పరమేశ్వరి దేవి, పద్మావతి సమేత వెంకటరమణ స్వామి ఆలయం,అంకాలమ్మ స్వామి దేవస్థానం ఆలయాలలో అమ్మవారు విజయలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు.నవరాత్రి వేడుకలలో భాగంగా పది రోజులపాటు అమ్మవారి వేడుకలు వైభవంగా కొనసాగుగా పులివెందుల లోని పూలంగల నుండి నుండి ప్రారంభమైన గ్రామోత్సవం ప్రధాన వీధుల గుండా అమ్మవారి శాలకు చేరుకున్నారు.ఈ కార్యక్రమాలలో భాగంగా విజయదశమి రోజున సాయంకాలం హాజరైనటువంటి విజయ ముహూర్త సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.షిరిడి సాయిబాబా విజయదశమి పుణ్య తిధిని పురస్కరించుకొని విజయదశమి రోజున సాయి మందిరంలో ఆలయ నిర్వాహక కుటుంబ సభ్యులు మరియు భక్తుల ఆధ్వర్యంలో బాబా మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు పంచామృతాభిషేకం నిర్వహించి అనంతరం సాయంకాల సమయంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు భక్తులు మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
22 -10-2026

డ్రగ్స్ కేసులో నాపై సీబీఐ విచారణ చేయించండి

ఎమ్మెల్యే కొండబాబుపై మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి ఆరోపణలు

సింగిల్ నంబర్ ఆటపై ఎస్పీ చర్యలు తీసుకోవాలని డిమాండ్

కాకినాడ,మన జనప్రగతి అక్టోబర్ 21 :- డ్రగ్స్ కేసులో తన ప్రమేయం ఉందని ఆరోపణలు వస్తే సీబీఐతో విచారణ చేయించాలని మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. తనపై ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాలకు దూరమవుతానని, నిరూపించలేకపోతే ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) రాజకీయాలకు దూరమవుతారా అని ప్రశ్నించారు. బుధవారం కాకినాడలోని వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రగ్స్ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని ద్వారంపూడి స్పష్టం చేశారు. తనపై ఆరోపణలు చేసే వారు ఆధారాలు చూపించాలని అన్నారు. ఎమ్మెల్యే కొండబాబు పాలనలో అవినీతి, అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు వసూలు చేస్తున్నారంటూ విమర్శలు చేశారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ తెలియాల్సి ఉంది.

కాకినాడలో సింగిల్ నంబర్ ఆట విచ్చలవిడిగా సాగుతోందని, జిల్లా ఎస్పీ స్పందించి చర్యలు తీసుకోవాలని ద్వారంపూడి కోరారు. మత్స్యకారులకు అందాల్సిన రాయితీలు, కార్మికులకు రావాల్సిన బకాయిలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నగరంలో మూడో బ్రిడ్జి నిర్మాణం, అభివృద్ధి పనుల పురోగతిపై కూడా ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని అన్నారు. కాకినాడలో మద్యం అధిక ధరలకు విక్రయించడం, జూదం, పేకాట వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. నగరంలో జరుగుతున్న పరిణామాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ద్వారంపూడి పేర్కొన్నారు.



ఈ సమావేశంలో వైసీపీ నాయకులు సుంకర విద్యాసాగర్, మీసాల ఉదయ్‌కుమార్, సంగాని బ్రహ్మం, జేడీ పవన్‌కుమార్, గద్దేపల్లి దాసు తదితరులు పాల్గొన్నారు.

బోట్‌క్లబ్‌లో పీపీపీ నిర్మాణాలు రద్దు చేయాలి

ప్రభుత్వ ఆస్తులను తక్కువ అద్దెకు కేటాయిస్తున్నారని దూసర్లపూడి ఆరోపణ

కాకినాడ, మన జనప్రగతి అక్టోబర్ 21 :- కాకినాడ బోట్‌క్లబ్‌లో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో చేపడుతున్న నిర్మాణాలను రద్దు చేసి, పార్కును ఉద్యానవనంగానే అభివృద్ధి చేయాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విలువైన ఆస్తులను తక్కువ అద్దెలకు కేటాయించడం వల్ల ప్రజాధనానికి నష్టం వాటిల్లుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

పిఠాపురం రోడ్డులోని బోట్‌క్లబ్ పార్కులో సుమారు 600 నుంచి 800 గజాల స్థలాన్ని టీ దుకాణ భవన నిర్మాణానికి నెలకు రూ.8,100 అద్దెతో కేటాయించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కేటాయింపుపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

పార్కులు, ఆటస్థలాల కోసం కేటాయించిన స్థలాల్లో ఇతర నిర్మాణాలపై ఉన్న నిబంధనలను అధికారులు పరిశీలించాలని సూచించారు. పీపీపీ విధానంలో కేటాయించిన ప్రభుత్వ ఆస్తులు, ఒప్పందాలు, అద్దెలు, ఆదాయ వివరాలను



బహిరంగపరచాలని డిమాండ్ చేశారు.

పులివెందుల మున్సిపల్ పోరు

టీడీపీ అభ్యర్థి గీతా కుమారి తరఫున ప్రచారం చేస్తున్న కుటుంబ సభ్యులు

చెన్నారెడ్డి కాలనీలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

పులివెందుల మన జనప్రగతి అక్టోబర్ 21:-
పులివెందుల మున్సిపల్ ఎన్నికల వేడి రోజురోజుకూ రాజుకుంటోంది.ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని హోరెత్తిస్తుండగా, క్షేత్రస్థాయిలో ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టాయి.?ఇందులో భాగంగా పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానానికి టీడీపీ తరఫున బరిలో ఉన్న తూగుట్ల గీతా కుమారి విజయాన్ని కాంక్షిస్తూ ఆమె కుటుంబ సభ్యులు నేరుగా ఎన్నికల ప్రచార బరిలోకి దిగారు.బుధవారం పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలో గీతా కుమారి కుమార్తె సాయి సంధ్య, తోడికోడలు కరుణా దేవి ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.?కాలనీలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించిన వారు,పట్టణ సమగ్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి, తూగుట్ల గీతా కుమారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాలనీవాసులను అభ్యర్థించారు.అభ్యర్థి



కుటుంబ సభ్యులే స్వయంగా ప్రచారంలో పాల్గొనడంతో కాలనీలో ఎన్నికల సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీఓల సంఘం జిల్లా అధ్యక్షుడిగా చక్రపాణి

సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

వాల్మీకిపురం,మన జనప్రగతి అక్టోబర్ 21 :- అన్నమయ్య జిల్లా డిప్యూటీ ఎంపీడీఓల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సద్దల చక్రపాణిని విజయదశమి సందర్భంగా గండబోయనపల్లి కోటలోని శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆయనకు పూలమాల వేసి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు.



ప్రస్తుతం చక్రపాణి కలకడ మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు స్వగ్రామంలోని సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ కోశాధికారిగా కూడా సేవలందిస్తున్నారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, చక్రపాణి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గండబోయనపల్లికి గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అమర్నాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్‌లో ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రశాంతం

తొలిరోజు 20 నామినేషన్లు దాఖలు

బొమ్మనహాల్ మన జనప్రగతి అక్టోబర్ 21:-
బొమ్మనహాల్ మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలకు తొలిరోజు 20






నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి గోపాల్ నాయక్, ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. వీటిలో టీడీపీ నుంచి నలుగురు, వైఎస్సార్‌సీపీ నుంచి 15 మంది, సీపీఐ నుంచి ఒకరు నామినేషన్లు సమర్పించారు.టీడీపీ తరఫున గోవిందవాడ-1 నుంచి పి. సోమనాథ గౌడ్, పి. రుద్రముని, బొల్లనగుడ్డం నుంచి పి. ధర్మన్నగౌడ్, హొన్నూరు-1 నుంచి దినేష్ నామినేషన్లు వేశారు.వైఎస్సార్‌సీపీ తరఫున నేమకల్లు నుంచి తులసమ్మ, కురువ వనిత, బొమ్మనహాల్ నుంచి కురుబ నాగరాజు, ఎన్. కాశీనాథ్, బొల్లనగుడ్డం నుంచి ప్రకాష్ బారీ పండు, గోనెహాల్ నుంచి సుదర్శన్, బండూరు నుంచి పి. నందిని, వి. మానస, హొన్నూరు-2 నుంచి పి. ముత్యాలప్ప, టి. పెన్న ఓబులేశ, గోవిందవాడ-2 నుంచి డి. దేవి, అశ్వతమ్మ, హొన్నూరు-1 నుంచి కె. రామాంజనేయులు, వన్నెష్, ఉప్పరహాల్ నుంచి ఆర్. సౌజన్య నామినేషన్లు దాఖలు చేశారు. సీపీఐ తరఫున ఉంతకల్లు నుంచి సులేమాన్ నామినేషన్ సమర్పించారు.నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నబీ రసూల్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల పర్యవేక్షణలో నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా ముగిసింది.

వేంపల్లెలో కన్నుల పండువగా వాసవి మాత గ్రామోత్సవం

వేంపల్లె మన జనప్రగతి అక్టోబర్ 21 :- వేంపల్లెలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. విజయదశమి సందర్భంగా వాసవి మాత [illegible] మంగళవాయిద్యాలు, బాణసంచా, ప్రత్యేక అలంకరణల నడుమ ఘనంగా నిర్వహించారు.

పది రోజుల పాటు ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల్లూరుకు చెందిన అలంకార కర్త వి.వి. సత్యనారాయణ అమ్మవారిని వివిధ అవతారాల్లో అలంకరించగా, విజయదశమి రోజున విజయలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. పట్టణ పురవీధుల్లో జరిగిన గ్రామోత్సవానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. బుధవారం అమ్మవారికి పాన్పుసేవ నిర్వహించారు.



ఈ సందర్భంగా వేంపల్లె తహశీల్దార్ శివశంకర్ రెడ్డి, ఎంపీడీవో కుళాయమ్మ తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు ఆధ్వర్యంలో వారికి శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ, అపోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, వివిధ సంఘాల ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు వల్లే స్థానిక సంస్థల్లో గెలుస్తాం

కూటమి పొత్తులో ఏ పార్టీ వారికి ఇచ్చినా కలిసి పని చేస్తాం

జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా వెల్లడి

కాకినాడ/గోదూళి మన జనప్రగతి అక్టోబర్ 21:-

స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమిగా సమిష్టిగా ముందుకు వెళ్తున్నామని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా తెలిపారు. బుధవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు దుస్థితి, రివర్స్ టెండరింగ్ విధానాలు మరియు రాష్ట్రంలోని రోడ్ల పరిస్థితి ఎలా ఉండేవో ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024-25-26 సంవత్సరాలకు గాను పూర్తిస్థాయి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.ఎస్సీ వర్గీకరణను అమలు చేసి అన్ని వర్గాల వారికి తగిన న్యాయం చేసామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని శ్రీనివాస్ బాబా స్పష్టం చేశారు. స్త్రీ శక్తి, దీపం పథకం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా తదితర పథకాలకు గత ప్రభుత్వం కంటే రెట్టింపు నిధులను కేటాయించి అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో అర్హులైన పేదలకు 5 లక్షల ఇళ్లు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని చూస్తే కొందరు కావాలని కోర్టుల్లో కేసులు వేస్తూ అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సురక్షితమైన తాగునీటిని అందిస్తున్నామని, రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని పెంకే తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణాలను పరిశీలిస్తే కళ్లు చెదిరేలా అభివృద్ధి కనిపిస్తోందని, రైల్వే లైన్ల విస్తరణకు సంబంధించి రూ.1 లక్ష కోట్లతో గజిట్ నోటిఫికేషన్ వెలువడిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ రోడ్ల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయని పేర్కొన్నారు.

గత ప్రభుత్వం ప్రజలపై చెత్త మీద కూడా పన్ను వేసిన ఘనతను మూటగట్టుకుందని విమర్శించారు. అయితే, ఆ చెత్త భారాల నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తూ చెత్త నుంచి



విద్యుత్ తయారీ కోసం పెద్దాపురంలో ప్రత్యేక ప్లాంట్‌ను తీసుకువస్తున్నామని పెంకే శ్రీనివాస్ బాబా వెల్లడించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మాసుమేను గంగయ్య, పెంకే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

పల్లకి సేవలో అయ్యప్ప భక్తులు

పులివెందుల అర్బన్ మన జనప్రగతి అక్టోబర్ 21:
పులివెందుల పట్టణ పరిధిలోని అతి పురాతనమైన మిట్టమల్లే స్వామి ఆలయంలోనీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారము అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో ఉంచి అయ్యప్ప భక్తులు ఊరేగించారు.శ్రీపతి చిన్న బాలుడు కుమారుడు శ్రీపతి చక్రవర్తి ఆధ్వర్యంలో నూతనంగా అయ్యప్ప స్వామివారికి పల్లకిని చేయించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజ నిర్వహించి సాయంత్రము పల్లకి సేవను ప్రారంభించారు.అయ్యప్ప భక్తులు పల్లకిని పట్టుకొని స్వామియే శరణమయ్యప్ప అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు.భక్తులకు అల్పాహార భిక్ష ఏర్పాటు చేశారు. అనంతరం ఆల నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
22 -10-2026

లింగాల ఎంపీపీ పదవిపై టీడీపీలో చర్చ

సంజీవరెడ్డి పేరు పరిశీలనలో ?

లింగాల, మన జనప్రగతి అక్టోబర్ 21 :- మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవికి టీడీపీ నాయకుడు దేవిరెడ్డి సంజీవరెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆలోచనల్లో ఆయన పేరు ఉన్నట్లు సమాచారం.

లింగాల మండలం దొండ్లవాగు గ్రామానికి చెందిన సంజీవరెడ్డి గతంలో వైఎస్ జగన్‌కు అనుచరుడిగా ఉన్నారని, అనంతరం టీడీపీలో చేరి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్నారని చెబుతున్నారు.

ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బుధవారం కామసముద్రం ఎంపీటీసీ స్థానానికి సంజీవరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. లింగాల మండలంలోని తొమ్మిది ఎంపీటీసీ స్థానాల్లో ఐదు స్థానాలను కూటమి గెలుచుకుంటే ఎంపీపీ పదవికి ఆయన ఎంపికయ్యే అవకాశాలపై చర్చ సాగుతోంది. అయితే, ఎంపీపీ అభ్యర్థి ఎంపికపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత..

ధర్మవరం, మన జనప్రగతి అక్టోబరు 21:- ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున పది వార్డుల్లో కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేస్తున్న పది మంది అభ్యర్థులకు బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బీ-ఫారాలు అందజేశారు. బీజేపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు జి.ఎం. శేఖర్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు అభ్యర్థులకు బీ-ఫారాలను అందించారు. ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున 1, 6, 9, 11, 16, 19, 21, 35, 43, 46 వార్డుల్లో పది మంది అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు పార్టీ అధికారిక అభ్యర్థులుగా తమ నామినేషన్ల ప్రక్రియను కొనసాగించేందుకు బీ-ఫారాలు కీలకమైనవని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, ప్రజల మద్దతుతో విజయం సాధించే దిశగా అభ్యర్థులు కృషి చేయాలని సూచించారు. ధర్మవరం మున్సిపాలిటీలో ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయంతో ఎన్నికల్లో ముందుకు సాగుతున్నాయి. కూటమి నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో పనిచేస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు కూటమి అభ్యర్థులు కృషి చేయాలని



పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ధర్మవరం పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి నాయకులు సూచించారు. అనంతరం బీ-ఫారాలు అందుకున్న అభ్యర్థులు వాటిని ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ కి సమర్పించారు.

మైక్రో అబ్జర్వర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలి

మదనపల్లి,మన జనప్రగతి అక్టోబరు 21:- మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల నిర్వహణలో వారికి కేటాయించిన విధులు, బాధ్యతల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని శిక్షణను పూర్తిగా అవగాహన కలిగించుకోవాలని డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు, ఎల్ డి ఎం ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం మదనపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ లో మైక్రో అబ్జర్వర్లకు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో నిర్వర్తించాల్సిన విధులు, విధానాలపై డిఆర్డిఏ పిడి, ఎల్ డి ఎం ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ కార్యక్రమం అత్యంత ముఖ్యమైనదని ఎన్నికల్లో అప్రమత్తంగా మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ స్టేషన్లలో, కౌంటింగ్లలో



కౌంటింగ్ ప్రక్రియలో వారి పాత్ర ఏమిటి అనేది స్పష్టంగా తెలుసుకొని వారికి వచ్చే సందేహాలను నివృత్తి చేసుకొని ఎన్నికలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ నిర్వహించి అవగాహన కలిగించారు.

పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకమైనది

మదనపల్లి,మన జనప్రగతి అక్టోబరు 21:- మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల నిర్వహణలో వారికి కేటాయించిన విధులు, బాధ్యతల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని శిక్షణను పూర్తిగా అవగాహన కలిగించుకోవాలని డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు, ఎల్ డి ఎం ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం మదనపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ లో మైక్రో అబ్జర్వర్లకు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో నిర్వర్తించాల్సిన విధులు, విధానాలపై డిఆర్డిఏ పిడి, ఎల్ డి ఎం ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ కార్యక్రమం అత్యంత ముఖ్యమైనదని ఎన్నికల్లో అప్రమత్తంగా మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహించాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ స్టేషన్లలో, కౌంటింగ్లలో కౌంటింగ్ ప్రక్రియలో వారి పాత్ర ఏమిటి అనేది స్పష్టంగా తెలుసుకొని వారికి వచ్చే సందేహాలను నివృత్తి చేసుకొని ఎన్నికలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ నిర్వహించి అవగాహన కలిగించారు.



సింహాద్రిపురంలో ప్రారంభమైన ఎంపీటీసీ నామినేషన్ల పర్వం

తొలిరోజు 3 దాఖలు

ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి



సింహాద్రిపురం మన జనప్రగతి అక్టోబర్ 21: మండల పరిధిలో జరగనున్న ఎంపీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది.తొలిరోజు మొత్తం మూడు నామినేషన్లు దాఖలైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. మండలంలోని గురుజాల,తెలికి,హిమకుంట్ల ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. దాఖలైన వాటిలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున ఇద్దరు, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున ఒక అభ్యర్థి నామినేషన్ వేసినట్లు ఆయన పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు.

ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేస్తాం

అభ్యర్థులు నిర్భయంగా నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు

పత్తికొండ మన జనప్రగతి అక్టోబర్ 21:-



ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తామని పత్తికొండ ఆర్డీవో ఓబులేసు తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారని తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని ఆర్డీవో ఓబులేసు స్పష్టం చేశారు.

జెడ్పీటీసీ నామినేషన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

మదనపల్లె,మన జనప్రగతి అక్టోబరు 21:-

మదనపల్లెలోని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన జెడ్పీటీసీ నామినేషన్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ బుధవారం ఉదయం పరిశీలించారు.



ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించి, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, హెల్ప్‌డెస్క్ సిబ్బందికి స్పష్టమైన విధులు కేటాయించాలని, రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని, పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ లక్ష్మీపతి, మదనపల్లె తహసీల్దార్ మాధవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా ముక్క సాయివికాస్ రెడ్డి

ఓబులవారిపల్లి మన జన ప్రగతి అక్టోబర్ 21:- తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని, ఓబులవారిపల్లి మండలం లో 16 ఎంపీటీసీలు ఉండగా ఓబులవారిపల్లి,1, నామినేషన్ కు యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆర్వో సురేష్ కుమార్ కు డా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ మొక్క రూపానంద రెడ్డి సతీమణి మొక్క వరలక్ష్మి వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నామినేషన్ వేసి ఆనందం వ్యక్తం చేశారు. మద్దతుదారులు పలువురు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు వల్లి సాహెబ్ కూటమి నాయకులు పొన్నాటి వాసుదేవ రెడ్డి సినిమాల మల్లికార్జునరెడ్డి సాయి విశాల్ రెడ్డి శివారెడ్డి, నాగినేని రమేష్ నాయుడు, సునీల్ కుమార్ రెడ్డి, శివారెడ్డి అధికారులు ఎంపీడీవో రాజేంద్ర తాసిల్దార్ సిద్దేశ్వర రావు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణయ్య ఈవోపీఆర్డి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



24వ వార్డులో ఓటర్లను అభ్యర్థిస్తున్న షేక్ మహబూబ్ జాన్

పులివెందుల, మన జనప్రగతి అక్టోబర్ 21 :- పులివెందుల పట్టణంలోని 24వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ మహబూబ్ జాన్ ఓటర్లను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తన భర్త షేక్ మహబూబ్ బాషా గత పదేళ్లుగా వార్డులో ప్రజలకు ఐదు రూపాయలకే తాగునీరు అందించడంతో పాటు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు కోసం కృషి చేశారని తెలిపారు. స్థానికుల సమస్యలపై తక్షణమే స్పందిస్తూ సేవలందించామని పేర్కొన్నారు.

తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే వార్డు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని మహబూబ్ జాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకులు,




దేవనకొండలో పకడ్బందీగా ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ

తొలిరోజు 19 నామినేషన్లు దాఖలు

దేవనకొండ మన జనప్రగతి అక్టోబర్ 21:-

దేవనకొండ మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు భద్రతా చర్యలు చేపట్టినట్లు రిటర్నింగ్ అధికారి ఆర్.ఎల్. ప్రకాష్, ఎంఆర్ఓ వై.కె. రామేశ్వర్ రెడ్డి తెలిపారు.ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. తొలిరోజు జనసేన పార్టీ నుంచి ఒకటి, వైఎస్సార్‌సీపీ నుంచి 16, టీడీపీ నుంచి ఒకటి, కమ్యూనిస్టు పార్టీ నుంచి ఒక నామినేషన్ దాఖలైనట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని వివరించారు



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
22-10-2026

నెల్లూరు సిటీలో రమాదేవి ప్రచార జోరు

నెల్లూరు మన జనప్రగతి అక్టోబర్ 21 :-
నెల్లూరు సిటీలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా మంత్రి



పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి నిర్వహించిన ప్రచారం రాజకీయ సందడిని నెలకొల్పింది. డివిజన్లలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలవడం, అభివృద్ధి పనుల వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తూ మద్దతు కోరడంతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. రమాదేవి పర్యటనతో 54, 55వ డివిజన్లలో ప్రచారానికి మరింత ఊపు వచ్చింది. రెండున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ రమాదేవి ముందుకు సాగారు. అనంతరం 54, 55వ డివిజన్లలో రోడ్‌షో నిర్వహించి, కార్పొరేటర్ అభ్యర్థులు అన్నంగి సమత, గండవరం విశాలక్ష్మితో పాటు మేయర్ అభ్యర్థి రూప్‌కుమార్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.రమాదేవికి స్థానిక మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి మంత్రి కుటుంబంపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

అభివృద్ధే అజెండాగా ప్రజల్లోకి..

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు చేయూతనివ్వాలని, నగర ప్రగతిని కొనసాగించేందుకు కూటమి అభ్యర్థులకు మద్దతు పలకాలని రమాదేవి కోరారు. అభివృద్ధి పనుల వివరాలను కరపత్రాల ద్వారా వివరిస్తూ ఓటర్లతో నేరుగా మమేకమయ్యే ప్రయత్నం చేశారు.
రమాదేవి స్వయంగా రంగంలోకి దిగి ప్రచారం నిర్వహించడంతో స్థానిక నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. అభ్యర్థులతో కలిసి డివిజన్లలో పర్యటిస్తూ ఓటర్లను కలవడం ద్వారా ప్రచార కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. దీంతో నెల్లూరు సిటీలోని ఆయా డివిజన్లలో కూటమి ప్రచారం మరింత జోరందుకుంది.

పోలింగ్ కేంద్రాల్లో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

తిరుపతి, మన జనప్రగతి అక్టోబర్ 21 :-
మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026 పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనలను



ఖచ్చితంగా పాటించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణ సూచించారు.
ఈ నెల 28న జరగనున్న పోలింగ్‌కు సంబంధించి బుధవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పోలింగ్ విధులు, బ్యాలెట్ బాక్సుల వినియోగం, సీలింగ్, భద్రత, రవాణా తదితర అంశాలను వివరించారు. పోలింగ్ సిబ్బంది తమ విధులపై పూర్తి అవగాహనతో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదాదేవి,

నెల్లూరు ప్రగతి ప్రస్థానం ఆగకూడదు

మేయర్, కార్పొరేటర్ అభ్యర్థులను ఆశీర్వదించండి

నెల్లూరు భవిష్యత్తు కోసం.. సంక్షేమ పాలన కోసం.. సైకిల్ గుర్తుపై ఓటేద్దాం

నెల్లూరు మన జనప్రగతి అక్టోబర్ 21:- నగరంలో అభివృద్ధిని నిరంతరం కొనసాగించేందుకు కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి పొంగూరు కార్యకర్తలతో



కలిసి పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్‌కు విచ్చేసిన ఆమెకు నాయకులు భారీగా బాణాసంచా కాల్చి, అపూర్వ స్వాగతం పలుకుతూ గజమాలతో ఘనంగా సత్కరించారు. ప్రచారంలో భాగంగా మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ తో పాటు 8వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మామిడాల మధు, 17వ డివిజన్ అభ్యర్థి తిరుమల నాయుడు, 18వ డివిజన్ టిడిపి అభ్యర్థి లక్ష్మిలను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిస్తూ, ప్రతి ఇంటికి తిరిగి సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆమె స్థానికులను అభ్యర్థించారు...ఈ సందర్భంగా షరణి మాట్లాడుతూ.. నారాయణ సంకల్పంతో నెల్లూరులో 434 కోట్లతో రహదారులు, 276 కోట్లతో రక్షిత మంచినీరు, 648 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 811 కోట్లతో వరద నివారణ కాలువలు, 456 కోట్లతో చెత్త రహిత నగరం, 300 కోట్లతో 27,000 టిడ్కో ఇళ్లు, 217 కోట్లతో ప్రభుత్వ బడులు, 163 కోట్లతో సీసీ కెమెరాలు, 161 కోట్లతో పార్కులు మరియు 900 కోట్ల ఆస్తి హక్కులతో 2,644 కుటుంబాలకు పట్టాలు అందించడం జరిగిందని తెలిపారు. అలాగే రూ.1,946 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. 552 కోట్లతో పింఛన్లు, 235 కోట్లతో తల్లికి వందనం, 78 కోట్లతో



ఉచిత గ్యాస్, 45.86 కోట్లతో ఉచిత బస్సు ప్రయాణం, 28 కోట్లతో ఆటో డ్రైవర్లకు సాయం మరియు 5కే అన్న క్యాంటీన్ భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. దీనికితోడు నారాయణ తన సొంత నిధులతో 10,000 మందికి సైకిళ్లు, 13,253 మందికి కంటి వైద్యం, 9,100 మందికి దంత వైద్యం, తోపుడు బండ్లు, ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్ల పంపిణీ చేయడంతో పాటు కార్యకర్తల కోసం ఏటా10 కోట్లు కేటాయిస్తూ నారాయణ అంటే అభివృద్ధి - అభివృద్ధి అంటే నారాయణ అని నిరూపిస్తున్నారని తెలిపారు. నగర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న టీడీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

తిరుపతి రూరల్ ఎంపీపీ అభ్యర్థిగా బడి మౌనిక
31వ డివిజన్‌లో అభివృద్ధికి కృషి చేస్తా: భానుప్రియ

తిరుపతి మన జనప్రగతి, అక్టోబర్ 21 :-
తిరుపతి రూరల్ మండల ఎంపీపీ అభ్యర్థిగా టీడీపీకి చెందిన బడి సుధా యాదవ్ భార్య బడి మౌనిక పేరును ఎమ్మెల్యే పులివర్తి నాని, పార్టీ నేతలు ఖరారు చేసినట్లు సమాచారం. బుధవారం





ఆమె పుదీపట్ల ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.
బడి సుధా యాదవ్ గతంలో పుదీపట్ల ఎంపీటీసీగా, అనంతరం గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ టీడీపీ బలోపేతానికి కృషి చేస్తున్న నేపథ్యంలో ఆయన కుటుంబానికి అవకాశం కల్పించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎంపీపీ పదవికి బీసీ మహిళకు రిజర్వేషన్ కేటాయించడంతో మౌనిక పేరును ఎంపిక చేసినట్లు సమాచారం. వైసీపీ తరపున కూడా అభ్యర్థిని బరిలోకి దింపినట్లు తెలుస్తోంది.
నగరంలోని 31వ డివిజన్ జనసేన కార్పొరేటర్ అభ్యర్థిగా మందపాటి భానుప్రియ పోటీ చేస్తున్నారు. తనకు అవకాశం కల్పిస్తే డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.
తన భర్త సతీష్ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని

కూటమి అభ్యర్థులు సమన్వయంతో పనిచేయాలి

మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు,మన జనప్రగతి అక్టోబర్ 21:- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి



అభ్యర్థులు విజయం సాధిస్తేనే క్షేత్రస్థాయిలో అభివృద్ధి వేగవంతమవుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులతో సమావేశమై ప్రచార వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.
నిడదవోలులో టిడ్కో ఇళ్ల పంపిణీ, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ పనులు, ఆసుపత్రి విస్తరణ, పార్కుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. పట్టణంలోని 32 స్థానాల్లోనూ విజయం సాధించే లక్ష్యంతో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రచారం నిర్వహించాలని, తాను కూడా ప్రతి వార్డులో ప్రచారంలో పాల్గొంటానని చెప్పారు.

జనసేనలో చేరికలు

22వ వార్డు అభ్యర్థి పుల్లేటికుర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకుడు కొమోజు బాలాజీతో పాటు పలువురు మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నిడదవోలులో జరుగుతున్న అభివృద్ధి పనులపై విశ్వాసంతో జనసేనలో చేరినట్లు వారు తెలిపారు.

మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో జనసేనలోకి చేరికలు

నిడదవోలు మన జనప్రగతి అక్టోబర్ 21:- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో నిడదవోలు పట్టణంలోని 22వ వార్డు అభ్యర్థి



పుల్లేటికుర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో పలువురు జనసేన పార్టీలో చేరారు. నిడదవోలు క్యాంపు కార్యాలయంలో ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను, చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వ సమర్థవంతమైన పాలన, జనసేనాని పవన్ కళ్యాణ్ విధానాలు, సిద్ధాంతాలు నచ్చి తాము జనసేన పార్టీలో చేరామని కొత్తగా చేరిన నాయకులు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి శాయశక్తులా కృషి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

లారీలు దగ్ధమైన ఘటనపై సమగ్ర విచారణ జరపాలి బీటెక్ రవి

కడప టౌన్ మన జనప్రగతి అక్టోబర్ 21:-
పులివెందులలో లారీలు దగ్ధమైన ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని టీడీపీ నేత బీటెక్ రవి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఆయన, ఇన్సూరెన్స్ డబ్బులు పొందేందుకు, రాజకీయంగా సానుభూతి సాధించి తమపై ఆరోపణలు చేసేందుకు వైసీపీ వారే లారీలకు నిప్పంటించి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి విచారణలో వాస్తవాలు తేలాల్సి ఉందని పేర్కొన్నారు.



పులివెందులలో జరిగిన కాల్పులు, కడపలో జరిగిన రాళ్లదాడి ఘటనలను ప్రస్తావిస్తూ, వాటికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి బాధ్యత వహించాలని బీటెక్ రవి విమర్శించారు. ఇటీవల జరిగిన అల్లర్లు, కాల్పుల కేసుల్లో అవినాష్ రెడ్డికి సంబంధం ఉందని ఆరోపిస్తూ, ఆయనను అరెస్టు చేయాలని పోలీసులను కోరారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174